

## విద్యుత్ వైర్లు తగిలి బాలుడికి

# తీవ్ర గాయాలు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం
అంటున్న కుటుంబ సభ్యులు,గ్రామస్తులు..
ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న
బాలుడికి నాణ్యమైన వైద్యం
అందించాలంటూన్న కుటుంబ సభ్యులు..

5 లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 08-4-2025 పేజీలు : 9



# ధరణిలో లోపం వారికి వరం

### భూభారతి చట్టం ఎప్పటి నుంచో..

ధరణిలో లోపాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను త్వరలో తీసుకురానుంది. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి ఈ చట్టం తీసుకువస్తున్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో సంబంధిత మండల ఆర్ఐలు స్వయంగా భూమిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీంతో అక్రమాలకు చోటుఉండదు. అంతేకాక కబ్జాలో ఉన్న భూమిని కొలవడమే కాకుండా మ్యాప్ కూడా తీసుకురావాడానికి సన్నాహాలు చేస్తున్నారు. సాగులో ఎవరుంటారో వారికే రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోనున్నారు. అయితే ఇప్పటికే పెద్దఎత్తున బోగస్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. భూమి లేకున్నా రైతు భరోసా తీసుకున్నారు. వారిని గుర్తించి ప్రభుత్వం తిరిగి రైతుబంధు సొమ్మును రికవరీ చేయాల్సి ఉంది. లేకుంటే భూమి లేని వారికి సైతం రైతు భరోసా ఇవ్వాల్సి వస్తోంది. ప్రభుత్వ భూములను కూడా గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాల్సి ఉంది. పలు గ్రామాల్లో ప్రభుత్వ భూమే కాకుండా అటవీ భూమి కూడా కబ్జాలకు గురైంది.

కరీంనగర్ ఏప్రిల్ 7,ప్రజాజ్యోతి, ధరణి నిబంధనల మేరకు స్లాట్‌బుక్ చేసుకుంటే అధికారులు రిజిస్ట్రేషన్ చేయాల్సిందే. ఒక కుటుంబంలో తల్లిదండ్రులు చనిపోతే వారికున్న నలుగురు సంతానంలో ఎవరు ముందుగా స్లాట్‌బుక్ చేసుకుంటే వారి పేరు మీదే రిజిస్ట్రేషన చేసి పాస్‌బుక్‌లు అందజేస్తున్నారు. కొన్ని మండలాల్లో ప్రతి రోజూ 6 నుం చి 7 రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా నూతనకల్, మద్దిరాల, మేళ్లచెర్వు, చింతలపాలెంలో ఒక్కో రోజు రిజిస్ట్రేషన్లు కూడా ఉండటం లేదు. మొత్తం మీద ప్రతిరోజూ జిల్లాలో 100 నుంచి 110 దాకా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. సర్వే నెంబర్ తప్పుపడ్డా, బ్యాంకులో పాస్‌బుక్ ఉంటే ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వర కు డిమాండ్ చేస్తున్నారు. ధరణి ఆపరేటర్ల ద్వారానే కొంతమంది తహసీల్దార్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ధరణి ఆపరేటర్లు సరిగా నమోదు చేయకపోవడంతో కూడా రైతులు ఇబ్బందులు పడుతున్నా రు. అప్పటి వీఆర్‌వోలు చేసిన తప్పిదాల మూలం గా కొంతమంది రైతులకు 20 ఎకరాలు కబ్జాలో ఉంటే 4 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా పొందుతున్నారు.



జమ్మికుంట, ఏప్రిల్07( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

మిగతా 7లో...

## పేదవారి కడుపు నింపేలా కాంగ్రెస్

# పాలన

రేషన్ కార్డు లబ్దిదారుని
ఇంట్లో సహపంక్తి భోజనం
ప్రణవ్ రాకతో సంతోషాన్ని
వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు

## వేసవిలో స్వచ్ఛమైన నీటిని

# అందించడమే మా లక్ష్యం

సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు చేయాలి
భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళికలు
సింగరేణి సీఎండీ ఎన్.బలరాం

8



# ఇంటర్,పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ



కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.మరణించిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె.జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాంగమే చెల్లించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా యంత్రాంగం తరఫున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుద్ధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమియం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఈ ఏడాది కూడా కార్మికులందరికీ బీమా ప్రీమియం జిల్లా యంత్రాంగం ద్వారానే చెల్లించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. గతంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుల ద్వారా కొందరు పారిశుద్ధ్య కార్మికుల్లో టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని, న్యూట్రిషన్ కిట్లు తో పాటు ప్రతి నెలా వేయి రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు రూ.20 లక్షల బీమా ప్రీమియం చెల్లించిన మున్సిపల్ కమిషనర్ ఆయూబ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎల్డీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ పై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కొలనూరు గ్రామస్తులు

**కొనరావుపేట:ఏప్రిల్.7(ప్రజా జ్యోతి):** మండలంలోని కొలనూరు గ్రామంలో అక్రమ వెంచర్ పై స్థానికులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఇ వెంచర్ పై చాలాసార్లు ఫిర్యాదు చేసినామని తెలిపారు అయినప్పటికీ వెంచార్ నిర్వాహకులు బోర్డులు తొలగించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను అమ్ముతున్నారని లేఖలో గ్రామస్తులు తెలిపారు ఈ వెంచర్లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కలలని వెంచర్నిర్వాహకులు కబ్జా చేసి వెంచర్ వేశారని తెలిపారు అధికారులు దీనిపై చర్య తీసుకొని గ్రామానికి రావలసిన ఎకరం ఎనిమిది గుంటలు 1- 08 లతోపాటు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి అప్పగించి న్యాయం చేయాలని లేఖలు తెలిపారు ఈ కార్యక్రమంలో



వీరబోయిన తిరుపతి శేఖర్ తిరుపతి గణేష్ చందు లు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజావాణి ఫిర్యాదులు :246**



**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్07, (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమాండ్ల పరశురాములుగౌడ్



**చొప్పదండి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** గుమ్లాపూర్ గ్రామ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమండ్ల పరశురాములు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా బుర్ర మనోజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర దినేష్ గౌడ్, కోశాధికారి కైరి అజయ్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా పెరుమాండ్ల అనిల్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పరశురాం గౌడ్ మాట్లాడుతూ గౌడ యువజన సంఘాన్ని బలోపేతం చేస్తానని చెప్పారు. సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా గౌడ్లకు ఏమైనా సమస్యలు వస్తే అండగా ఉంటామని తెలిపారు. సంఘ సభ్యులకు ఐడి కార్డులు ఇస్తామని, ఇన్సూరెన్స్ ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో తాటి ఈత చెట్లను కొట్టేయకుండా కాపాడుతామన్నారు. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణాన్ని పూర్తిచేసి విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం గ్రామ మాజీ అధ్యక్షులు బత్తిని గోపి గౌడ్, పెరుమండ్ల మహేష్ గౌడ్, పెరుమల్ల లక్ష్మణ్ గౌడ్,సభ్యులు బొడిగ చంద్రశేఖర్ గౌడ్, పెరుమండ్ల రవి గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ, బూరుగు హరీష్ గౌడ్, బొడిగ శ్రీధర్ గౌడ్, పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్,బిసవేణి సాయి చంద్ర గౌడ్, పెనుమండ్ల రాములు గౌడ్, పెరుమండ్ల తిరుపతి గౌడ్,బొడిగ సందీప్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# లింగాపూర్‌ను గ్రామ పంచాయతిగానే కొనసాగించండి

**- రామగుండం ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి**

**గోదావరిఖని , ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని ఆ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.సోమవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ అర్షనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామస్థుల తీర్మాణం మేరకు రామగుండం కార్పోరేషన్ వీలీనంకాకుండా నూతనంగా ఏర్పడిన అంతర్గాం రూరల్ మండలంలోనే లింగాపూర్ గ్రామాన్ని కొనసాగించాలని కోరారు.నూతనంగా ఏర్పడిన అంతర్గాం మండలంలో ఉన్న తమ గ్రామం లింగాపూర్ జనాభా 3500,గ్రామంలోని భూములన్నీ మేడిపల్లి ఓసిపిలో కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,కూలి పని చేసుకుంటే తప్ప పూట గడవని పరిస్థితిలో ఉన్నామని,ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసుకొని బతుకుతున్నామని వాపోయారు.లింగాపూర్ ను రామగుండం కార్పోరేషన్ లోవిలీనం చేస్తే ఇంకా అధ్వాన్నంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పోరేషన్ విలీనం చేస్తే కార్పోరేషన్ అధికంగా పన్నుల భారం మరింత పెరిగి గ్రామస్థులపై ఆర్థికభారం పడుతుందని గుర్తు చేశారు.లింగాపూర్ గ్రామ ప్రజల ఆర్థిక స్థితి



గతులను దృష్టిలో పెట్టుకొని కుందనపల్లి గ్రామ పంచాయతిగానేకొనసాగించాలని,కార్పోరేషన్ లో విలీనం చేసే ఆలోచనను మానుకోవాలని,ఎం.పి.టి.సి. పరిధిని విడదీయ కుండా లింగాపూర్ గ్రామాన్ని కూడా యధావిధిగా గ్రామంచా యతిగా కొనసాగించాలని విజ్ఞప్తిచేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ఎంపిటిసికందుల. తయ్య,ఇరికిల్లపద్మ, శంకరయ్య, అర్మనపల్లిజు,నిమ్మం సాగర్,రాజయ్య, విజయమ్మ, పద్మ, అర్షనపల్లి శ్రీకాంత్,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చరిత్ర

**-మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 7:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫరా?న్పేట్ మంగపేట్ కూనారం వెన్నంపల్లి తదితర గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ఆదేశాల మేరకు సోమవారం రోజున పంపిణీ చేశారు ఆయనను శాలువలతో ప్రజలు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పానాస మల్లయ్య వెలుతురు రమేష్ కలిముద్దీన్ వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ



సెక్రటరీలు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్చి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి

**తక్షణ చర్యల కింద రోడ్డుకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను వెంటనే తొలగించి ,మట్టి రోడ్డునైనా వేయండి..**

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం , పట్టణ ప్రారంభ ప్రాంత కాలనీ (8వ డివిజన్ అల్గునూరు , శ్రీ వెంకటేశ్వర కాలనీ, కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం ), అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని, 40 సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని , ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని , ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు. తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి ప్రధాన రహదారి వెంటే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల , బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ రామ సాయి దేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి , అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు



రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు. కానీ కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు . ముఖ్యమైన ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రధానంగా తమ కాలనీ తో పాటు అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలకు ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి రహదారి అభివృద్ధి పై దృష్టి సారించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

# అంగన్వాడి చదివే చిన్నారులకు కంటి పరీక్షలు

**కొనరావుపేట, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):**



మండలం లోని ధర్మారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో చదివే చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మాట్లా డుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అంధత్వ నివారణ వారోత్సవాలను పురస్క రించుకొని మండలంలో ని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని 06 నెలల నుంచి 06 ఏండ్లలోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రభుత్వ ఆదేశాల అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం ఆర్ బి ఎస్ కే వారి ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేస్తారని ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందిస్తామని ధర్మారం గ్రామంలోని అన్ని సెంటర్లు 138 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని ఆమె తెలిపారుఈకార్యక్రమాల్లో సూపర్వైజర్ కనకమ్మ , అంగన్వాడీలు జొన్నల అరుణ వెలిశాల రమాదేవి నేరెళ్ల చంద్రకళ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**సుల్తానాబాద్, 7 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు,మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పురవీధుల గుండా లింగ నిర్ధారణ ఆడపిల్లల సంరక్షణ మాత శిశు సంరక్షణ సంక్రమిత వ్యాధులు సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ ఫైలేరియా లెప్రసీ కుటుంబ నియంత్రణ తదితర అంశాలపై ప్రజలనుచైతన్యం చేశారు. ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఉదయ్ కుమార్, సూపర్వైజర్ వెంకట్ రెడ్డి తో పాటు ఏఎన్ఎంలు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాలను (సోషల్ వెల్ఫేర్) ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు.సోమవారం పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడి వసతులను స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల జీవన నిబద్ధత,ఆహార వసతి,తరగతుల నిర్వహణ,హాస్టల్ పరిపాలన తదితర అంశాలపై నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యా ప్రమాణాలు మెరుగుపడాలనే దృష్టితో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు.హాస్టల్ గదులు,మరుగుదొడ్లు,నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు ఎంతవరకు శ్రద్ధ వహిస్తున్నారన్న విషయాన్ని ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవడం అత్యంత అవసరమని,వసతుల లోపం వల్ల విద్యార్థుల భవిష్యత్ దెబ్బతినకూడదన్నారు . సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులు నిర్భయంగా తమ సమస్యలను చెప్పుకునేలా ఒక శ్రవణ విధానం (ఫీడ్ బ్యాక్ మెకానిజం) ఏర్పాటు చేయాలని సూచించారు.


# ఉచిత 'మెగా హెల్త్ క్యాంప్' కు విశేష స్పందన





**కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), కోరుట్ల మెట్ పల్లి అబ్ స్టెట్రిషియన్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ (కెఎంఓజిఎస్) అండ్ జమాతె ఇస్లామి హింద్, వుమెన్స్ వింగ్ కోరుట్ల సంయుక్త ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు విశేషంగా స్పందన లభించింది.(కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ మెగా హెల్త్ కాంప్ లో 200 మందికి రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్, 100 మందికి గర్భాశయ ముఖద్వార కాన్సర్ స్క్రీనింగ్, 200 మందికి బోన్ డెన్సిటి టెస్ట్, మిగతా వారికి ఇసిజి, హెచ్ బి, షుగర్ టెస్ట్, హిమోగ్రాఫ్ తదితర పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజిషియన్, సర్జన్లు, ఎముకల వైద్య నిపుణులు పాల్గొన్నట్లు (కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డా.అనూప్ రావు, కోరుట్ల ఐఎంఏ అధ్యక్షుడు డా.రేగొండ రాజేష్, డా.పసునూరి మనోజ్ కుమార్, డా.జోత్స్న, డా.శ్రుతి, డా.జగదీష్, డా.అనురాధ జగదీష్, డా.దీప్తి, డా.అనురాధ వేణుగోపాల్, డా.మధుశ్రీ, డా.వోద్నాల నరేష్, డా.ఇంద్రనీల్, డా.గీత ఇంద్రనీల్, డా.అమరాగ్, డా.రమేష్, డా.మహదేవ్, డా.అన్వేష్, డా.సోమేష్ తదితర వైద్యులు, జమాతె ఇస్లామి హింద్ వుమెన్స్ వింగ్ సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా కంతి మోహన్ రెడ్డి



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వద్దేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025–26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజెల్లి రామ్ దాస్, కోశాధికారిగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికి ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

# విద్యుత్ వైర్లు తగిలి బాలుడికి తీవ్ర గాయాలు...

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు,గ్రామస్తులు..**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి నాణ్యమైన వైద్యం అందించాలంటూన్న కుటుంబ సభ్యులు..**



**చిగురుమామిడి ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కరెంట్ షాక్ తగిలి ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఈనెల 5న శనివారం చోటుచేసుకుంది...వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన గుళ్ల రాజు కుమారుడు గూళ్ళ చరణ్(9) గ్రామపంచాయతీ పక్కన కడారి నర్సయ్య ఇంటి వద్ద సాయంత్రం క్రికెట్ ఆడుకుంటున్న సమయంలో బాలు వెళ్లి నర్సాయ్య ఇంటిపై పడింది.వెంటనే ఇద్దరు పిల్లలు బిల్డింగ్ పైకి బాల్ తెచ్చేందుకు వెళ్లారు.అక్కడ ప్రమాదవశాత్తు 33/11 కెవి విద్యుత్ లైన్ వైర్లు తగలి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న బాలుడిని చూసిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.హుస్నాబాద్ నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, అక్కడి నుండి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు.బాలుడి,కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో ఖరీదైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమ కుమారుడికి మరింత ఖరీదైన వైద్యం ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే తన కుమారుడికి ప్రమాదం జరిగిందని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని బాలుడు తల్లి దండ్రులు,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరో ప్రమాదం జరగకముందే లూజ్ వైర్లను, బిల్డింగ్లపై ప్రమాదకరంగా ఉన్న వైర్లను, గ్రామాల్లో ఇండ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

## ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి




**కొడిమ్యాల,ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరిపై ఉందని మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డిఅన్నారు.ఏఐసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని సూరంపేట గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరికిపైన ఉందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విలువను ప్రజల్లోకి మరింత తీసుకుపోవడం కోసం జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,కడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ విద్యలాంటి కరాటే ను నేర్చుకోవాలి



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి:** జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ అధ్వర్యంలో సోమవారం మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో మండలంలోని బండలింగాపూర్ గడి ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచినారని . ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట



**జమ్మికుంట, ఏప్రిల్07( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ లో విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. పొలం బాటలో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యుత్ శాఖ ప్రమాద నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. అన్ని మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. కెపాసిటర్లో వాడకం వల్ల కలుగు ప్రయోజనాలను వివరించారు. పొలం బాటలో ఉపేందర్, డి టెక్నికల్ కరీంనగర్, రాజేందర్ జమ్మికుంట ఏడిఈ,ఆనంద్ జమ్మికుంట టౌన్ ఏ ఏ ఈ, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత..

**- విభజించి పాలించడమే బిజెపి నైజం.. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సుల్తానాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామం నుండి భూపతిపూర్ వరకు సోమవారం సాయంత్రం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గతో  కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, కార్యక్రమ నియోజకవర్గ ఇన్చార్జి పటేల్



రమేష్ రెడ్డి మాట్లాడుతూ..స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను  ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఇదే నినాదంతో పాదయాత్ర చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామీడి తిరుపతి రెడ్డి, గండు సంజీవ్, మాజీ జడ్పీటీసీ సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, సామా రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, గాజవేన సదయ్య, కదర్ల శ్రీనివాస్, అరే సంతోష్, సింగల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, మండల సత్యనారాయణ రెడీ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే బండి చదువుతున్నట్టు ఉంది

**- బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో కానీ మా నాయకులను అంటే ఊరుకోం**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్తశుద్ధి బిసి రిజర్వేషన్ తో స్పష్టమయ్యింది**

**- బండి సంజయ్ కుమార్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంతో అనుమతి ఇప్పించాలి**

**- నీకు మంత్రి పదవి కేంద్ర పార్టీ నిర్ణయం వల్ల రాలేదా  - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు. బండి వాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీ అయిన బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, చర్ల పద్మ,జీడీ రమేష్,సాయిరాం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మాసుం ఖాన్,బషీర్,భారీ,వాసు,శ్రీధర్ రెడ్డి,కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ పై ఇద్దరు కానిస్టేబుల్ ల బదిలీ



**చొప్పదండి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)::** చొప్పదండి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు పరశురాములు, రవీందర్ లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి పదోన్నతి పై బదిలీ అయ్యారు. వీరిని సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్ఐ సురేందర్, సిబ్బంది అభినందించారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి.

**పాస్టర్ సుదర్శన్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 7:** ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పాస్టర్ సుదర్శన్ కోరారు. పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు. పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల  మతం కన్నా మానవత్వం ఉన్నవాడని, అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని విద్యను  నేర్పించి వివాహాలు చేశాడన్నారు. నిరుద్యోగులకు  ఉపాధి కల్పించి,  ఉద్యోగస్తులుగా మార్చాడని, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు. కుల నిర్మూలనకు కృషి చేస్తూ, మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు. ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, కృష్టియన్లు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ లో జై సంవిధాన్ పాదయాత్ర




**చొప్పదండి, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):** మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలసి చొప్పదండి ఇంచార్జి పత్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా తో సహా బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు. ఇట్టి నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకోవాలి

## -రాంనగర్ నుండి ముఖరాంపుర వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి): జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై 14,15,37,55,56,59,60 డివిజన్ల మీదుగా ముఖరంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈపాదయాత్రను ఉద్దేశించి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీల మూర?పు పాలన వల్ల దాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డదని అన్నారు.అదే విధంగా వంద సంవత్సరాల క్రితం అంటే 1995 లో మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఇది నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ పాదయాత్ర అన్ని డివిజన్లు పూర్తి అయ్యేంతవరకు కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,తాజుద్దీన్, మల్లికార్జున రాజేందర్,పెద్దిగారి తిరుపతి కొట్టే ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్,శ్రీనివాస్,తమ్మిడిఎల్లా,జ్యోతిరెడ్డి,కీర్తికుమార్,రాజశేకర్,జూపాక సుదర్శన్,మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

## -డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగం ఆవిష్కరించిన అదనపు కలెక్టర్..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 7:వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ డైరీని ఆవిష్కరించిన ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రభుత్వ పథకాల అభివృద్ధి ఫలాలను లబ్ధిదారులకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్య మాట్లాడుతూ, జర్నలిజాన్ని నమ్ముకుని కడుపేదరికాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కార్యనిర్వాహణ కార్యదర్శి బెజ్జంకి



నరేష్, నాయకులు ఎర్రోజు వేణుగోపాల్, జంగ సంపత్, రేవెల్లి తిరుపతి, పూసాల వెంకటేష్, మంథని క్రిష్ణ, పెర్క నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద

# మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 07:ఏప్రిల్ 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ్, జైన్ , పార్శి) చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పోరేషన్ /ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువతఆన్‌లైన్‌పోర్టల్%ట్టిజూం:7/ద్రశీఎఎంఅవష.ఎన్ద్ర.ద్రశీఱ. అఆ% వెబ్సైట్ నందు. లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# సీతారాముల శోభాయాత్ర

కోనరావుపేట:ఏప్రిల్.7(ప్రజాజ్యోతి):మండలం లోని పల్లిమక్త గ్రామంలో హనుమాన్ దీక్ష పరులు సీతారాముల విగ్రహాలను శావలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సీతారాములను భజన సంకీర్తనలతో ఊరేగింపు తీశారు. భక్తులు మహిళలు స్వామి వారికి మంగళ హారతులతో, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ చార్యులు, గిరి పంతులు సత్తయ్య స్వామి



వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 07: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కమాన్ పూర్ మండలానికి చెందిన కల్వల జయ్య తనకు కాగజ్ నగర్ లో ఉన్న రేషన్ కార్డు ను కమాన్ పూర్ మార్చాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సి హెచ్. శ్రీమన్ నారాయణ ఎల్ఆర్ఎస్ లో మా తండ్రి పేరు మీద ఉన్న స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోగా నిషేధిత స్థలం అని వస్తుందని, మా స్థలం ఉన్న ప్రాంతంలో చుట్టూ ఇండ్లు భవనాలు ఉన్నాయని, తమకు క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని పట్టణానికి చెందిన జి.ఆర్. ప్రసాద్ 49వ డివిజన్ లో రోడ్డును ఆక్రమిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏ రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు ఘనంగా వీడ్కోలు



కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి:కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు పదోన్నతితో బదిలీ కావడంతో తోటి సిబ్బంది సోమవారం స్టేషన్ ప్రాంగణంలో వీరికి ఘనంగా వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ కరీముల్లా ఖాన్ పదోన్నతి పొందిన కానిస్టేబుళ్ నెల్లి శ్రీనివాస్, మొహమ్మద్ అలీపాషా,కనకనాల చంద్రరెడ్డి,కుర్ర కనకయ్య,వల్లపు సంపత్ లను ప్రత్యేకంగా సత్కరించారు.వారి సేవలను గుర్తుచేసుకుంటూ భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్వ రమేష్ (సీఐ),ఇస్సాక్ అహ్మద్ (ఎస్ఐ) తో పాటు పలువురు సిబ్బంది పాల్గొని సహచరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చొప్పదండి మున్సిపాలిటీకి నిధులు కేటాయించండి



చొప్పదండి, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి): చొప్పదండి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పట్టణ బిజెపి అధ్యక్షులు చిల్లా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. సెంట్రల్ లైటింగ్ పనులు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమీకృత మార్కెట్, అగ్నిమాపక కేంద్ర భవనం నిర్మాణం పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయని పేర్కొన్నారు. తగినన్ని నిధులు కేటాయించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి స్కూల్ విద్యా



**జమ్మికుంట, ఏప్రిల్07( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట అంగన్వాడి సెంటర్ లో విద్య సంవత్సరం చివరి మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియం చెప్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు సూపర్వైజర్ శిరీష అంగన్వాడీ టీచర్లు ఎన్ రాజేశ్వరి, ఎం కవిత, ఆశా వర్కర్లు బి రమాదేవి, డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధిః**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బీహారీ వాజపేయి, ఎల్ కే అద్వానీల కష్ట ఫలితంగానే ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారయిందని అన్నారు. ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి ప్రతి గ్రామంలో సచివాలయంపై బిజెపి జెండా ఎగిరేలా, ప్రతి పట్టణంలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మొదలగు అన్ని ఎన్నికలల్లో పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని కోరారు. తదనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి పట్టణ కార్యకర్తల నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఇట్యల నవీన్, చెట్లపెల్లి సాగర్, జిల్లా నాయకులు సుదవేని మహేష్, ఇందూరు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల్ల ధనంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేని నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, ఒల్లోజి నాగేష్, ఏళ్లాల నారాయణ రెడ్డి, కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్, బెక్కం అశోక్, సాడిగా మహేష్, అక్కినపల్లి వెంకటరమణ, రాధారపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కడుపునింపేలా కాంగ్రెస్ పాలన

**రేషన్ కార్డు లబ్దిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం**

**ప్రణవ్ రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు**



**జమ్మికుంట, ఏప్రిల్07( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్దిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు. ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా తమ ఇంటికి ఏ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం భోజనం చేయడం నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబంతో కలిసి భోజనం చేశారు. రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని, ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యంతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని, ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని, పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని, దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**మేము తినే అన్నమే సారు తిన్నారు...**

**లబ్దిదారులు శ్రీవాణి -శ్రీనివాస్ః**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యాన్ని రేషన్ షాప్స్ ద్వారా పేదలకు పంచడం ఆనందంగా ఉందని లబ్దిదారులు శ్రీవాణి అన్నారు. మా ఆహ్వానం మేరకు ప్రణవ్ మా ఇంటికి రావడం సంతోషాన్ని కలిగించిందని, మేము తినే అన్నమే ప్రణవ్ కు స్వయంగా వడ్డించామని అన్నారు. గతంలో రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉందని ఇప్పుడు రేవంత్ సర్కార్ లో సన్నబియ్యంతో కడుపు నింపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ నికి ధన్యవాదాలు తెలిపారు.

# ఏప్రిల్ 20 న సమ్మె సన్నాహక సదస్సు జయప్రదం చేయండి

**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7:** ఏప్రిల్ 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం, పారిశ్రామిక వేత్తలకు ఊతం ఇచ్చే నాలుగు లేబర్ కోడ్ను అమలుకు పూనుకున్నాడని ఆరోపించారు. దేశంలో గల 70% సంపద 5% గల పారిశ్రామికవేత్తల దగ్గర పోగుపడి ఉంది. కేవలం 30 శాతం సంపద 75% దీని వలన రైతు, కార్మికుల పరిస్థితులు మరింతగా క్షీణించాయి. చాలీచాలని జీతాలతో, పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారింది. అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వచ్చిన చట్టాలు పి. ఎఫ్.. %డ% ఈఎస్ఐలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన చెందారు. దేశంలో 40 కోట్ల మంది కార్మికులు వున్నారనీ . కాని ప్రావిడెంట్ ఫండ్ (పి.ఎఫ్.) కేవలం 7 కోట్ల మంది కార్మికులకు మాత్రమే అమలు జరగడం సిగ్గుచేటన్నారు. దేశం నుండి బ్రిటీష్ వారు వైదొలగి ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నా కార్మిక చట్టాలు కార్మికులందరికి చేరలేదని తెలిపారు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ఉన్న చట్టాలను తొలగిస్తున్నారని దేశంలో ఈ.పి.ఎఫ్. పెన్షన్ లబ్దిదారులు 80 లక్షలకు పైగా వున్నారు. సంవత్సరాల తరబడి పి.ఎఫ్. వాటా చెల్లించి 58 సం॥ల రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ. 1000 నుండి రూ. 2000 తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస ఈ.పి.ఎఫ్. పెన్షన్ రూ.9 వేలు వుండాలని,చేస్తూ జరిగే కార్మిక సమ్మెకు సిద్ధం కావాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని, పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను 2025 మే 20 నాడు జరిగే "దేశవ్యాపిత కార్మిక - ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని 8 నాడు జరిగే "సమ్మె సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో టీయుసీఐ కె.సూర్యం, ఎస్.ఎల్. పద్మ, ఏఐటీయుసీ బాలరాజు, సీఐటీయు పాలడుగు భాస్కర్, ఐఎన్టీయు ఎం. శ్రీనివాస్, హెచ్.ఎం.ఎస్. రెబ్బ రామారావ్, ఐఎన్టీయుసీ చంద్రశేఖర్, టీఎన్టీయుసీ ఎం.కె. బోస్, బీఆర్ఎస్ఎకెవి రాంబాబు %డ% ఉద్యోగ కార్మిక నేతలు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రాయికల్ మండలం, సింగారావుపేట్ గ్రామం,ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి న్యూస్):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావుపేట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల రాజిరెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల రాజారెడ్డి మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్ కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుప్పాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మూడపెల్లి వేణు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కోరేపు రమేష్, సీనియర్ కార్యకర్త శంకర్, రాజు, శివ, భూమేష్, భరత్ మానేరు సురేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన సామాజిక సేవకులు కడ కుంట్ల జగదీశ్వర్ శ్వేత



**రాయికల్ మండలం, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సామజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్-శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం ను పురస్కరించుకుని మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి మరియు భర్త మరణంతో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉన్న సంకే లక్ష్మి ఇద్దరు పిల్లలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమె కు నిత్యావసర సరుకులు 25 కిలోల బియ్యం బస్తా మరియు కూరగాయలు, నూనె తదితర వస్తువులు పంపిణి చేశారు. వేడుకల పేరా డబ్బులు వృద చేసే బదులు వాటిని అవసరం ఉన్న వారికి అందించినచో వారికి సహాయం అందించిన వారము అవుతాం అని, ఆదిశగా అందరూ ఆలోచించాలని అయన పిలుపు నిచ్చారు. అయనతోపాటు తిరుమల శంకర్ (వార్త మిర్రర్ రిపోర్టర్) యాచమనేనికిరణ్ రావు, చింతకుంట సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో స్వచ్ఛమైన నీటిని అందించడమే మా లక్ష్యం

**సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు చేయాలి**

**భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళికలు**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరాం**



**గోదావరిఖని , ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :**సింగరేణి ప్రజలకు వేసవిలో కూడా స్వచ్ఛమైన మంచినీటిని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం తెలిపారు. సోమవారం సంస్థ అన్ని ఏరియా జీఎంలు,అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న సింగరేణి తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి సింగరేణి నీటిబింధువు - జల సింధువు అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.ఒక విశిష్ట పర్యావరణ రహిత ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామని,సకల జీవరాసులకు,పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ,మైనింగ్ ప్రాంతంలోనూ,ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని,ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించామని,జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశామని,సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం,సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు-జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు.సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని,తాగు,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయన్నారు.భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని,తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని,ఓపెన్ కాస్ట్ ల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని,వీటిని వర్షపు నీటితో,లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని సూచించారు. ఇలా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగాచేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.స్థానిక గ్రామపంచాయతీలు,స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కోరారు.దీంతోసింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగు,సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరు చేస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు.ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని,వీటిలో చేపలు,కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చునన్నారు.సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని,కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ సూచన మేరకు సింగరేణి ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంన్నారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్),కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి),హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ,ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్ మండలం, మైతాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ బిజెపి అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశమే ముందు ఆ తర్వాతే దేహమైన, కుటుంబమైనా అనే సిద్ధాంతంతో అంత్యోదయమే లక్ష్యమై, మాజీ ప్రధాని వాజపేయి నుండి నేటి ప్రధాని మోడీ వరకు వికసిత భారతమే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీ ముందుకు వెళ్తుందని, పార్టీ ఎదుగుదలలో కార్యకర్తల కృషి మరువలేనిది అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎనుగందుల రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ, యువ మోర్చా అధ్యక్షులు పడిగెల హరీష్, సీనియర్ నాయకులు పాలడుగు రామన్న, శివనీతి కిష్టయ్య, దొంగ లింగారెడ్డి, సద్ది మైపాల్ రెడ్డి, పాలడుగు లింగారెడ్డి, పాలడుగు ప్రసాద్, దేశవేణి శ్రీనివాస్, కిష్టగౌడ్, సత్తన్న, శివనీతి అమరేందర్, మహేష్, గంగారాం, అరవింద్, నవీన్, రమేష్, పరమేష్, కృష్ణ, శివ, తదిరులు పాల్గొన్నారు.

### అప్పులు ఇచ్చిన తిరిగి ఇవ్వడం లేదని
# ఉరేసుకుని ఆత్మహత్య
### జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఘటన

**కొడిమ్యాల,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):** అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం,ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల ఓ వ్యక్తి మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచర్ల ప్రకాష్(54)అదే గ్రామంలోని అద్దెఇంటో నివాసం ఉంటున్నాడు. ప్రకాష్ వద్ద డబ్బులు తీసుకున్నవారు తిరిగి ఇవ్వకుండా తరచు ఇబ్బందులకు గురిచేయడం,ఇంటి యజమాని అద్దె ఇల్లును ఖాళీ చేయాలని



తరచూ గొడవ పెట్టడం,గత రాత్రి కూడా ఇంటి యజమానితో గొడవ కావడం,ఆర్థికపరమైన ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో అద్దె ఉంటున్న నివాసంలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని
### ధ్వంసం చేయడం అంటే యావత్ దళితులను అవమానించినట్లే.
### - ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్

**కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యితి ప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడమంటే యావత్ భారతదేశదళితులను అవమా నించినట్లే నని ఎం. జె. ఎఫ్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని మోరపెల్లి



గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేనప్పుడు దళితులకు ఎలా రక్షణ కల్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలను, దళితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. తక్షణమే విచారణ చేసి దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు..

## అంబేద్కర్ చూపుడు వేలు నిర్వీర్యం చేసినంత మాత్రాన.మార్గం మర్వం ఖబడ్దార్
### - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్

**కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ద్వంసం చేసిన వ్యక్తులను కటినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్



పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్లలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో మహానీయుడు అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సజ్జు, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన
### - గాంధీజీ,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి - హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్






**జమ్మికుంట,ఏప్రిల్07( ప్రజాజ్యోతి ):** ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం సాయంత్రం పాదయాత్ర ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ కలలుకన్న స్వరాజ్యాన్ని బీజేపీ విచ్ఛిన్నం చేస్తుందని,బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని వీటిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ వాడ,వాడలా గ్రామ,గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు శ్రీకారం చుట్టిందనీ అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన ప్రజలకు బీజేపీ చేస్తున్న అరాచకాలను తీసుకెళ్తామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అది కాంగ్రెస్ తోనే సాధ్యమని అని,బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని,పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో విషపూరిత ప్రచారాలు చేసే బీజేపి ఈ పాదయాత్ర ద్వారా నిజాలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు,గ్రామ శాఖ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగాల పునాదులపై టిఆర్ఎస్ ఆవిర్భావం
### 27న వరంగల్ లో రజితోత్సవ సభ-ఖనిలో రామగుండం విస్తృతస్థాయి సమావేశం రేపు
### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని , ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** అనేక త్యాగాల పునాదులపై టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే,పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భావించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే రజతోత్సవ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టినట్లు చెప్పారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగంగా ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఈ సభలో రానున్న కాలంలో తెలంగాణ సకలజనుల అందరూ కూడా ఏ విధమైన కార్యాచరణతో ముందుకు నడవాలని,తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుంది అనే దానిపై దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలోని ఉద్యమకారులు, పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మార్కండేయ కాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు ఎన్ .మారుతి,నూతి తిరుపతి,మెతుకు దేవరాజు,కుమ్మరి శ్రీనివాస్,గాదం విజయ,సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దళిత బంధు రెండో విడుత నిధులు మంజూరు కి దరఖాస్తు
### -దళితుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం



**జమ్మికుంట, ఏప్రిల్07( ప్రజాజ్యోతి ):** దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి సుమారు 100మంది లబ్ధిదారులు రెండవ విడత దళితబంధు నిధులు వెంటనే మంజూరు చేయాలనీ దరఖాస్తు ని అందజేశారు.. దళితబంధు మంజూరు చేయాలనీ గత 13నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా క్రమంలో జనవరి 27వ తేదీన ఎస్సి కార్పొరేషన్ నుండి రెండవ విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ వచ్చిన నిధులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్న దళితబంధు ఊసే ఎత్తడం లేదు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర కొత్తగా యూనిట్ వెరిఫికేషన్ అని చెప్పి ఎంపీడీఓ లు గ్రామాలకు వెళ్లి అడపాదడపగా ఎంక్వయిరీ చేస్తున్నారని అన్నారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమనికి నియోజకవర్గంలో ఉన్న 5000మంది బాధితులం అంత వచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నాం అన్నారు.. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ ఇంచార్జి కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ ఇనుగాల బిక్షపతి, రామంచ శ్రీకాంత్, కుమార్, కృపకర్, సౌజన్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..